


స్కై ఫెస్ట్-2015 బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కేటీఆర్, ఎంపీ ప్రభాకర్ రెడ్డి తదితరులు

# నగరంలో తొలిసారి హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్ట్

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ: నగరంలో మొట్ట మొదటిసారిగా స్కై ఫెస్ట్-2015ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా హాట్ ఎయిర్ బెలూన్ రైడ్‌తో ఆకాశాన్ని అన్వేషించే వినూత్న అనుభవాలను ఆస్వాదించవచ్చు. రోటరీ క్లబ్-బంజారాహిల్స్ శాఖ నిర్వహణలో కేన్సర్ బాధితులను ఆదుకునేందుకు స్పర్శ్ హోస్పైస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గచ్చిబౌలిలో స్టేడియంలో డిసెంబర్ 23 నుంచి 27 వరకు ఈ వేడుకలను నిర్వహించనున్నారు. బుధవారం హైదరాబాద్‌లో స్కై ఫెస్ట్-2015 బ్రోచర్‌ను రాష్ట్ర శాఖ మంత్రి కె.తారకరామారావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు ఆవిష్కరించారు. హాట్ ఎయిర్ బెలూన్ ద్వారా 2500 మంది ఆకాశంలో విహరిస్తూ అద్భుతమైన అనుభూతిని పొందవచ్చని రోటరీ క్లబ్-బంజారాహిల్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జగదీష్ రామడుగు చెప్పారు. ప్రముఖ గాయకులైన శంకర్ మహాదేవన్, దేవీశ్రీ ప్రసాద్, సోనూనిగమ్ వంటి సినీ సంగీత కళాకారులతో ప్రత్యేక కార్యక్రమాలు స్కై ఫెస్ట్‌లో భాగంగా ఉంటాయన్నారు.